ఆదివారం
ప్రజాశక్తి
మార్చి 3, 2002



పరీక్షల సీజన్ షురూ !

హ్యాపీ బర్త్‌డే

(3-3-2002 నుండి 9-3-2002 వరకు)

పేరు : శ్రీ లేఖ
వయస్సు : 4 సం॥, పుట్టిన తేది : 3-3-1998
తల్లిదండ్రులు : దొండేటి అరుణ, సురేష్
చిరునామా: పిండిప్రోలు (గ్రా), తిరుమలాయపాలెం (మం) ఖమ్మం (జి)

పేరు : తోట యశ్వంత్
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది : 3-3-2000
తల్లిదండ్రులు : లక్ష్మి, శ్రీనివాస్
చిరునామా: నడిగూడెం (గ్రా & మం), నల్గొండ (జి)

పేరు : నెమలికంటి పీటర్ షాలోమ్
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది : 3-3-2000
తల్లిదండ్రులు : రేణుకారాణి, ఫ్రాన్సిస్
చిరునామా: చిలువూరు, దుగ్గిరాల (మం) గుంటూరు(జి)

పేరు : గుర్రం దివ్య శ్రీ
వయస్సు : 5 సం॥, పుట్టిన తేది : 9-3-1997
తల్లిదండ్రులు : గుర్రం భారతి, వెంకటేశ్వర్లు
చిరునామా: వెంకటాపురం (గ్రా & మం) , ఖమ్మం (జి)

పేరు : కె. మాధురి
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 8-3-2001
తల్లిదండ్రులు : వరలక్ష్మి, మహేశ్వరరావు
చిరునామా: రాజోలు, తూ.గో.జిల్లా.

పేరు : కంపిళ్ళ మధుమిత్ర
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 3-3-2001
తల్లిదండ్రులు : కె.లక్ష్మి, పర్వతాలు
చిరునామా: బిజినేపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా.

పేరు : ఎన్. మంజూష
వయస్సు : 3 సం॥, పుట్టిన తేది : 9-3-1999
తల్లిదండ్రులు : జయలక్ష్మి, ప్రసాద్
చిరునామా: వించిపేట్, విజయవాడ.

పేరు : సి. హెచ్. పరంజ్యోతి
వయస్సు : 5 సం॥, పుట్టిన తేది : 5-3-1997
తల్లిదండ్రులు : శ్యామల, రఘుపతి
చిరునామా: ఆరుట్ల (గ్రా), మంచాల (మం) రంగారెడ్డి (జి)

పేరు : వినీల నిహారిక, వినీల్ విహార్ (కవలలు)
వయస్సు : 4 సం॥, పుట్టిన తేది : 5-3-1998
తల్లిదండ్రులు : మాధవీలత, శ్రీనివాసరావు
చిరునామా: పూనూరు (గ్రా), యద్దనపూడి(మం) ప్రకాశం (జిల్లా)

పేరు : నాగ దుర్గావర ప్రసాద్
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 8-3-2001
తల్లిదండ్రులు : సీతామహాలక్ష్మి, గోవిందు
చిరునామా: ఉండవల్లి, తాడేపల్లి (మం),
గుంటూరు జిల్లా

పేరు : ఎస్.కె. సెల్సియా
వయస్సు : 2 సం॥, పుట్టిన తేది : 8-3-2000
తల్లిదండ్రులు : మహబూబ్‌బీ, జాన్‌మహ్మద్
చిరునామా: తీగల బంజర, కొణిజర్ల (మం)
ఖమ్మం జిల్లా

పేరు : అఖిల్
వయస్సు : 1 సం॥, పుట్టిన తేది : 7-3-200
తల్లిదండ్రులు : పసునూరి అరుణ, శ్రీనివాస్
చిరునామా: బండారుగూడెం, మణుగూరు,
ఖమ్మం జిల్లా

చిరుతపులి

భూమ్మీద అత్యంత వేగంగా వరుగెత్తగలిగిన జంతువు చిరుతపులి. గంటకు 110 కిలోమీటర్ల వేగంతో అది ...0 మీటర్ల వరకే ఈ స్పీడ్‌తో పరుగెత్తి ...0 మరలా పరుగెత్తడం ప్రారంభిస్తుంది. ...క్కువ ప్రమాదకరమైనది. ఎందుకంటే ...ుంది తప్ప మామూలుగా మనుషుల ...ుపుపచ్చ గోధుమరంగు కలిసి నీటి ...బాయి, బలమైన పంజా కలిగి ఉండి ...వేగంగా పరుగెత్తినా కావాల్సిన చోట ...కాళ్లలో ఉంటుంది. రాజుల కాలంలో ...యోగించారు. అక్బర్ దగ్గర చిత్రంజన్ ... చాలా అభిమానంగా పెంచాడు. ...చిరుతపులులను 1948లో కొర్వాయ్...

...ాం

హాబీలు: క్యారమ్స్, షెటిల్ ఆడటం

...ార్తి చిరునామా: కేరాఫ్ జిల్లా పరిషత్ ...ఉన్నత పాఠశాల, యండ్లమూర్, ప్రకాశం జిల్లా

...రు: ఎస్. అనిల్‌బాబు

...యస్సు: 14

...వు: 9వ తరగతి

...బీలు: క్యారమ్స్, షెటిల్ ఆడటం,

...ర్తి చిరునామా: కేరాఫ్ జిల్లా పరిషత్ ...న్నత పాఠశాల, యండ్లమూర్, ప్రకాశం ...ల్లా

మాటలకోట-46



అడ్డం

1. డాగు (3)
3. ఆకాశం (1)
4. నవ్వు (4)
6. అటు నుండి అప్పు (2)
7. పాము (2)
8. పంపిణీ మరో రూపంలో (3)
10. అడ్డం 1లో యంత్రం (2)
11. సముద్రం (1)
13. మంచు (1)
14. ఈమెనే జానకి అని కూడా అంటారు (2)
16. దారి (2)
17. సిగ్నేచర్ (3)
19. జంతు ప్రదర్శన శాల (1)
20. హారం కానిది (2)
22. తపాలా (2)
24. షికారులో ఆమె లేదు (2)
25. గడియారంలో అటూ ఇటూ తిరిగేది (3)
27. దీపావళికి కాల్చుకునే కాయ (4)
30. ఎందుకు (1)
31. కుప్ప (2)
32. తొడిమె (2)
33. శరంతో (3)
35. ఆవేదన (2)
36. శరీరం (2)
37. ఏనుగు (2)
38. ఇది జిత్తులమారి జంతువు (2)
39. పెన్ను (2)

నిలువు

1. తుమ్మెద (3)
2. వికృతిలో కర్పూరం (3)
4. డాబు (2)
5. ఒక క్రీడ (2)
7. సరసిని పిలవండి (3)
9. శోభన్‌బాబు హిట్ సినిమాల్లో ఒకటి (3)
12. తెలుగులో కౌన్ (3)
15. శిరస్సు (2)
17. బ్యాగులో (3)
18. ఎటు చదివినా ఒకటే (3)
21. తాజా కూరల్లో రాజా.... ఇదేనని ఓపాట (3)
23. దీపాల పూజ (5)
26. ఉప్పు (3)
28. దీనికి పోయినా, కాటికిపోయిన ఒకటేనని పూర్వం అనేవారు (2)
29. ఛాయ (2)
32. బహుమానం (3)
33. ఎక్కువ (2)
34. వాలం (2)

గతవారం జవాబులు

అడ్డం : 1. బొంది 2. రౌ 3. మాయాబజార్ 7. రే 8. యికతాఆ 11. గనిత 14. వారుణి 15. రివాజు 17. కవలలు 19. తండా 21. ర 22. బాస 24. రో 25. నంది 28. రా 29. మంచు 30. శతమానం 33. రజ 36. దుత్త 37. సంకేతం 39. స్వయం 40. ఆలు 41. రం

నిలువు : 1. బొంబాయి 4. యామిని 5. జాలు 6. ఏతా 9. కలువ 10. ఆవాలు 11. గణితం 12. తరి 13. బూజు 16. వాత 17. కదనం 18. లడ్డు 20. డాబా 23. సమంజసం 26. దిశ 27. కామా 31. తగ్గు 32. నందులు 34. పంతం 35. ప్లుంస్వ 38. కేళీ

ఎన్ని రోజులు : నాలుగు

ఎంతమంది?

రావు గారిది చాలా పెద్ద కుటుంబం. వారి ఇంటిలో ఆయనతో పాటు ఆయన భార్య, పెళ్లి జరిగిన నలుగురు కుమార్తెలు, వారి పిల్లలు ఉంటారు. రావు గారి కుమార్తెలకు ఒక్కొక్కరికి నలుగురేసి పిల్లలు ఉన్నారు. ఆ ఇంటిలో మూడు తరాలుగా ఇప్పటి వరకూ ఎవరూ చనిపోలేదు. వారంతా ఒకే పెద్ద ఇంటిలో ఉంటున్నారు. ఇప్పుడు చెప్పండి...రావు గారి కుటుంబ సభ్యుల సంఖ్య మొత్తం ఎంతో?

సాహసం చేయరా డింభకా

రుక్మిణి

"ఒకే రాత్తిరి నాకు భలే కలొచ్చింది - హమ్మో.. హమ్మో.. జుయ్యి.. జుయ్యిమని ఆకాశంలో - చుక్కల మధ్యన, చందమామ వెనకాతల వైపుకు... అబ్బో... అంతా చీకటి... వెలుగే-వెలుగూ... చీకటి..." జక్కులోడు తన్మయంగా చెబుతూనే వున్నా యాద్గిరి ఈసడింపుగా చూసి ఓ బీడీ వెలిగించాడు... "సర్సరె.. ఇవ్వాలంతా ఈ రావిచెట్టు చప్టామీద కూర్చుని వీడు మరో మనిషిని మరో సంగతి మాట్లాడనివ్వడు - ఇదే సోద... ఏం కర్మం వచ్చిపడిందిరా దేవుడా!" పళ్ళు పటపట నూరుతూ యాద్గిరి బీడి దమ్ములాగాడు.

"అయితే గమ్మత్తేమిటంటే.... ఒరే.. అసలే నేనెక్కింది కీలుగుర్రంరా... దానితోక దగ్గరేవో మీట-దాన్ని తిప్పంగానే ఒకటే వురుకుడు - అబ్బో... చల్లటి గాలి... మబ్బులు... అట్లా.... అట్లా... ఒరే... ఒకచోట పైన... ఫ్లైఓవర్లా... ఎత్తయిన... రత్నాలు పొదిగిన దొవ... అంతెత్తున... తాటి చెట్టెత్తున... అబ్బో... వాసనలు...

"ఓర్నీ... అది ఫ్లైఓవర్రా బాబూ...!" కిసుక్కున నవ్వాడు యాద్గిరి. జక్కులోడు ప్రళయంగా గద్దించాడు.

"అయితే మాత్రం ఏంటి? ముందు ముక్కు నోరు మూసుకుని విను! అట్లా.. అట్లా... ఓ పెద్ద అందమైన తోట... తోటనిండా బంగారపు చెట్లు... వెండి పూతలతో ధగధగ మెరిసిపోతున్నాయిరా బాబూ... ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా వజ్రాలు... అసలు తోటంతా మణులూ... మాణిక్యాలు.. కుప్పలే కుప్పలు...

"మరి ఓ లోటెడు లంకించు కుని బయటపడితే పీడాపాయిరి"-

జక్కులోడు యాద్గిరిని నమిలి మింగేట్లు చూసి, గొంతు సవరించుకున్నాడు- "అసలుసంగతి విన్రాబాబూ... అట్లా ఆ 'కీలుగుర్రం' మీద తోట చుట్టూ అట్ల... అట్లా చక్కర్లు కొడుతున్నానా... చుట్టూ సముద్రం... బ్రెమ్మాండం... వాట్నిండా బంగారు చేపలు... హమ్మయ్య... ఇగ ఇది పనికాదనుకుని తోటలో ఒక చెట్టు క్రింద కీలుగుర్రం ఆపి..

"రెండు వజ్రాలు టిఫినుకింద నాలుగు వజ్రాలు బోజనం చేసుంటావ్.."

"అర్రె... చెప్పనీయవేందిరా? ఇట్లాంటి కలగానీ నువ్వే కనాలంటే ఏడేడు జన్మలు ఎత్తాలి! మాటలు కాదు... అవ్నా... ఎపుడూ అట్లా ఈసురోమని చింకిరి పింకిరి ఏడుపులేనా?'' ఈసడించిందు జక్కులోడు.

"కానీ.. కానియ్‌రా!" మరో బీడీ తీసి నుతారంగా వెలిగించాడు యాద్గిరి!

"ఆహా... ఏంగాలీ... ఏం వాసనా... ఎంత హాయి... పచ్చని కాంతి... పరిశుభ్రమైన వెలుతురు.... ఓహో... అదుగో అపుడు అంతదూరాన్నుండి... అసలు సిసలు రంభ.. బంగారపుబట్టలు... అదే వడ్డాణం... వెండి పట్టాలు... ధగధగా మెరిసి పోతూ వస్తున్నదీ... నేను ఒదిగి, ఒదిగి చూస్తున్నా... వస్తున్నదా... వచ్చి అట్ల నా పక్కనే కూర్చునీ...

దాంతర్వాత జక్కులోడు మాట్లాడ్డానికేం మిగల్లేదు-ఎందుకంటే అప్పటికే వాడిభార్య 'ధూంధాం' లాడుతూ అక్కడికి రావడం ఏంటీ... చివరి రెండు మూడు వాక్యాలు విని - చంకలో చీమిడి ఓలలాడుతున్న దిసమొల పిల్లోడ్ని కిందకు దించడమేంటీ... కొంగునడుంకు బిగించి తిట్లకు లంకించుకోవడం యధాలాపంగా జరిగిపోయాయి - జక్కులోడు అవాక్కై, ఆనక కాసింతసేపాగి ఎదురు దాడికి తగులుకున్నాడు-

"ఏమే... నీ తిట్ల దండకం కాస్తాపుతావా... ఇంకా కొసరు పిసరు మిగిలుందా? అరె 'రామా' అంటే తిట్టుకింద మారిపోయిందిరా... అరె యాద్గిరీ... నేను 'కల' గురించి చెప్తున్నాను గదరా... అరె... కలలు గనడం కూడా తప్పైపోతే మరిగ మనం తప్పుకు తిరగలేంరా... నువ్ గట్లా కూర్చో... ఆపోరడ్ని చంకనేసుకో... నీకే చెప్పేది..." జక్కులోడు గద్దించే స్థాయికి ఎదిగిపోవడంతో వాడి పెండ్లాం గుణుక్కుంటూ సణుక్కుంటూ చప్టామీద కూలబడింది - అయితే అది నసుగుడెందుకాపలేదో అంతుబట్టదాయె!

"అరె... నీ నసుగుడేందటా... రంభా, ఊర్వశీ... చల్లగాలీ... బంగారు చెట్లూ... తొట్లూ... అదంతా కతే అన్నాను గదనే!" కయ్యిమన్నారు జక్కులోడు.

"అదికాదు లేవో... నీకు కలేవచ్చింది... కాదన్ను.. మరి కల్లో నేను రాకుండా గదెవత్తో రంభ రావటం ఏంటా అని?"

దాని మాటింకా పూర్తి గాకుండానే హాహాకారాలు చేస్తూ జక్కులోడు చప్టా మీద విరుచుకుపడ్డాడు. యాద్గిరి గభాల్న చెవులు మూసి, ముక్కుగిల్లినాక కాన్తంత తేరుకుని గాభరాగా చూశాడు. వాడి భార్యమాత్రం చంటోడి తల్లో పేలుకుక్కుతూ తన ప్రశ్నకు జవాబు ఏంటా? అని ధీమాగా చూడసాగింది!

'చెప్పవేందీ... నేనడి గిందానికి చెప్పకుండా దిక్కులు చూస్తావ్" మళ్ళా ఓసారి రెట్టించేసరికి జక్కులోడు జావగారి పోయాడు. అయితే యాద్గిరి బీడీ అవతలకు విసిరిపారేసి ఓ దగ్గుదగ్గి అథార్టీగా అదగొట్టడానికే తగులుకున్నాడు.

"చూడు చెల్లెమ్మా... మన రాష్ట్రంలో చెంద్రబాబుగారి దెబ్బకు 'కలలు కనడం' అనేది ముందు ఆనవాయితీగా మొదలై అధికారికంగా అమలైపోతుంది - ముందురోజుల్లో ఈ 'జబ్బు'వల్ల పెద్ద డేంజరేం జరిగేది లేదు. ఇపుడు మన చెంద్రబాబుగారు మనల్నందరినీ కలల్లోనే బతికిస్తున్నానని సంబరపడిపోతూ - అంతటితో ఆగకుండా - తానేరకరకాల కలల్లోకి జారుకున్నాడని మనం అనుకోవాలి....

జక్కులోడి భార్య అర్థంగాక బిక్కమొఖం పెట్టింది-

''అసలు నా పాయింటేంటంటే - తన 'కలల ప్రయోగం' దెబ్బకి మన జనాలందరికీ రంగుల కలలు బాగా అలవాటైపోయి అందరూ కలలతోనే సరిపుచ్చుకుని నెట్టుకొచ్చే దశకు దేకినారని ఆయనగారి గట్టి నమ్మకం-గా నమ్మకంతోనే అన్ని కష్టాలనూ - నష్టాలనూ ఈ కలల్తో సరిపుచ్చుకోమంటాడు - కొత్త కలల్ని ప్రపంచబ్యాంకు - వాళ్ళ కన్సెల్టీల్తో తయారు చేస్తాడు - ఊహా పత్రాల్లో బతుకును ఊహించుకోమంటాడు - సాహసాలు చేయమంటాడు - డబ్ల్యుటివో దెబ్బకు రైతులకు మద్దతు ధర గ్యారంటీగా రాదని తెగేసి చెప్తూ వారందరూ సబ్సిడీల్లేకపోయినా... కరంటు రేట్లు పెంచినా అందరూ బయట నరకయాతనలు పడుతున్నా కలల్లో సాహసాలు చేస్తూ - సుఖంగా బతికేస్తున్నారని తానే చెప్తాడు. కరువు బియ్యం పూరి గుడిసెల్లోకి పుట్లకొద్దీ చేరుతున్నట్లు కలగనమంటాడు - ఉపాధి అవకాశాలు కలల్లో చెక్‌దాంలూ... చెక్క భజనలూ... ఎన్నికలలు గన్నా తనకేం అభ్యంతరం లేదంటాడు -

జక్కులోడి భార్యకు తల తిరిగి వాంతికి వచ్చినట్లయి దబ్బున చప్టామీద కలల్లోకి జారిపోయింది.

"ఒరె... ఒరె... అసలు బాబుగారెక్కిన కీలుగుర్రం తమాషా... కలల్లో కంగాళీగా తిరిగిన మజాకా... ప్రపంచ బ్యాంకోడి కీలుగుర్రం ఎక్కి అటు సింగపూర్.. కొరియా... అమెరికా... చైనా... ఇపుడు ఐర్లాండు దాకా గిరగిరా తిప్పింది- జోరుగా కీలుగుర్రం మీద చక్కర్లు కొడుతున్నారు బాబుగారు-

పెండ్లాం పక్కనే కుమిలిపోతూ జక్కులోడు మూర్ఛలోకి జారుకున్నాడు.

"అట్లా... ఆ కలల కీలుగుర్రం 'సాహసం చేయరా డింభకా' అని 'అర్జెంటీనా' గానీ చేరిందా... ఇదుగో మీలాంటి మూర్ఖత్తే బాబుగారికి గతి...!"

అపుడే వచ్చిన మల్లేశు చివరి మాటలకు యాద్గిరి ఉపన్యాసం ఆపి చప్టామీద లపక్కున కూలబడ్డాడు! ★

క్రీడా స్ఫూర్తికే మాయనిమచ్చ

ఎం.కె. రాంప్రసాద్

పదిహేడు రోజుల పాటు జరిగిన వింటర్ ఒలింపిక్స్ గత నెల 25న ముగిశాయి. ఈ పోటీలు అత్యం అట్టహాసంగా గత నెల ఎనిమిదిన అమెరికాలోని స్టాల్‌లేక్ సిటీలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో అంపైరింగ్‌పై వివాదం మునురుకోవడం మాయనిమచ్చగా మిగిలింది. పెయిర్స్ స్కేటింగ్‌లో వివాదం తలెత్తింది. ఈ పోటీలో రష్యాకు చెందిన యెలీనా బెరెన్యాయా, అంటోన్ సిఖారులిడ్జ్‌లను విజేతగా ప్రకటించారు. అయితే ఈ నిర్ణయంపై కెనడా అభ్యంతరం వ్యక్తం చేసింది. వాస్తవానికి తమ దేశానికి చెందిన డేవిడ్ పెల్లెటియర్, జేమీ సేల్ ఈ పోటీలో విజేతగా నిలిచారని, అందువల్ల వారికే స్వర్ణం దక్కాలని వారు పట్టుబట్టారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరిపిన స్కేటింగ్ ఫెడరేషన్ కెనడాకు కూడా స్వర్ణం ప్రదానం చేయాలని సిఫార్సు చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసింది. ఈ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించిన ఫ్రాన్స్ జడ్జిని సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారం ఒలింపిక్ స్ఫూర్తిని దెబ్బతీసిందని రష్యా ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు రుడాల్ఫ్ నెవెజెస్కీ విమర్శించారు. తమకు అన్యాయం జరుగుతోందని రష్యా బృందం పదేపదే పేర్కొంది. రక్త పరీక్ష పేరుతో తమ దేశానికి చెందిన అథ్లెట్లను పోటీలనుండి తప్పించేందుకు కుట్ర జరుగుతోందని రష్యా ఆరోపించింది. లారిసా లాజుటినాకు చేసిన రక్త పరీక్ష వివాదానికి ఆజ్యం పోసింది. క్రాస్ కంట్రీ పోటీలో ఆమె పాల్గొనలేకపోయింది. దీంతో ఆగ్రహించిన రష్యా బృందం తమ జట్టును ఒలింపిక్స్ నుండి ఉపసంహరించు కుంటామని హెచ్చరించింది. చివరకు రష్యా అధ్యక్షుడు పుతిన్ జోక్యం చేసుకుని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, పోటీల నుండి వైదొలగవద్దని కోరారు. భద్రతా ఏర్పాట్ల పేరుతో తనపై ఆంక్షలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, తనిఖీకి కూడా అంతూపొంతు ఉండటం లేదని ఐదుసార్లు స్వర్ణపతకం గెలుచుకున్న లాజుటినా పేర్కొందంటే వివక్ష ఎంతదూరం వెళ్ళిందో అర్థం అవుతోంది. రష్యా రిలే టీం పోటీల్లో పాల్గొనలేకపోయింది. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ అధ్యక్షునిగా జాక్స్ రోగ్ ఘోరంగా విఫలమయ్యారని పుతిన్ విమర్శించారు. ఫిగర్ స్కేటింగ్, ఐస్ హాకీ, ఫ్రీ స్టయిల్ స్కెయింగ్, మహిళల క్రాస్ కంట్రీ రిలే పోటీలపై వివాదం తలెత్తింది.

చైనా కలలు పండించి రెండు స్వర్ణాలు సంపాదించి పెట్టిన యాంగ్‌యాంగ్(ఎ)ను అభినందిస్తున్న యాంగ్‌యాంగ్ (ఎస్)

ఆల్పైన్ స్కయింగ్‌లో నాలుగు స్వర్ణ పతకాలు సాధించిన జానికా కోస్టెలికా (క్రొయేషియా)

స్పెయిన్‌కు చెందిన జోహాన్ ముల్లెగ్ డోపింగ్ పరీక్షలో చిక్కాడు. అతడు రక్తంలో ఎర్ర రక్తకణాలను పెంపొందింపచేసే ఉత్ప్రేరకాన్ని సేవించినట్లు పరీక్షలో వెల్లడైందని ప్రకటించారు. గత సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య కేంద్రం, పెంటగాన్‌పై జరిగిన దాడులను పురస్కరించుకుని ఈ గేమ్స్‌కు కనీవినీ ఎరుగని రీతిలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లకే దాదాపు 30 కోట్ల డాలర్లు ఖర్చయింది. ఇక ఈ పోటీల విషయానికి వస్తే ఇంతకుముందు ఆరు వింటర్ గేమ్స్‌లో పాల్గొన్న చైనా స్వర్ణపతకం గెలుచుకోలేకపోయింది. ఈ లోటును యాంగ్‌యాంగ్(ఎ) భర్తీ చేసింది. 1500 మీటర్ల షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్‌లో ఆమె తన దేశానికి మొట్టమొదటి స్వర్ణపతకం సంపాదించిపెట్టింది. ఆమె క్రీడోత్సవాలు ఇంకో రోజులో ముగియనుండగా మరో స్వర్ణం గెలుచుకుని క్రీడల్లో తమ దేశానికి గౌరవనీయ స్థానం కలిగించింది. వెయ్యిమీటర్ల స్కేటింగ్‌లో ఆమె స్వర్ణం గెలుచుకుంది. ఇలా ఒకే గేమ్స్‌లో రెండు పతకాలు గెలుచుకున్న తొలి మహిళా అథ్లెట్‌గా రికార్డు పుస్తకాల్లోకి ఎక్కింది. నార్వేకు చెందిన బోరెండాలిన్ నాలుగు పతకాలు చేజిక్కించుకున్న వ్యక్తిగా రికార్డు నెలకొల్పాడు. స్విట్జర్లాండ్‌కు చెందిన సైమన్ అమ్మన్ స్కెయింగ్‌లో రెండు వ్యక్తిగత స్వర్ణాలు గెలుచుకున్నాడు. జానికా కోస్టెలికా కూడా మహిళల ఆల్పైన్ స్కెయింగ్‌లో నాలుగు పతకాలు చేజిక్కించుకుంది. మేజర్ ఆపరేషన్ చేయించుకుని కోలుకున్న కొద్ది నెలల్లోనే ఆమె ఈ అద్భుతం సృష్టించడం విశేషం. రికార్డులు, వివాదాల మాట ఎలా ఉన్నా క్రీడోత్సవాలు విజయవంతమయ్యాయని నిర్వాహకులు చెప్పుకున్నారు. 2500 మందికిపైగా అథ్లెట్లు ఈ గేమ్స్‌లో పాల్గొన్నారు. క్రీడోత్సవాల చివరి రోజు ప్రేక్షకులకు, పోలీసులకు మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. ఎంత అట్టహాసంగా ఈ పోటీలను నిర్వహించినప్పటికీ జనాదరణ అంతగా లేదని చెప్పాలి. ఉటావ్ రాజధానిలో ప్రజాదరణ దాదాపు 55 శాతానికి పడిపోయింది. మొదటి స్థానం కోసం నార్వే, జర్మనీ పోటీపడ్డాయి. ఈ స్థానం రెండు జట్ల మధ్య దోబూచులాడింది. చివరకు జర్మనీ 12 స్వర్ణ, 16రజత, ఏడు కాంస్యపతకాలతో అగ్ర స్థానంలో నిలిచింది. నార్వే 11 స్వర్ణ, ఏడు రజత, 4 కాంస్య పతకాలు పొంది రెండవస్థానంతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. అమెరికా 10 స్వర్ణ, 12 రజత, 10 కాంస్య పతకాలతో మూడవ స్థానం పొందింది. తరువాత స్థానం రష్యాకు దక్కింది. ఆ దేశం 5 స్వర్ణ, 7 రజత, 3 కాంస్య పతకాలు పొందింది. ఈ పోటీల్లో భారత్‌కు చెందిన ఒక్క అథ్లెట్ మాత్రమే పాల్గొన్నాడు. ★

ముదిగంటి సుజాతారెడ్డి

అనగ అనగ
ఒక ఈగ
ఈగ ఇల్లలుక్కుంట ఇల్లలుక్కుంట
తన పేరు మర్చిపోయింది...

ఆ ఈగ పేరు భాగ్య. భాగ్య, పిల్లలూ పొద్దున లేస్తే మొదలయ్యే ఇండ్లల్ల పనుల్లో పడి తన ఉనికినే మరచిపోయింది. ఊపిరి సలపని పనులు! పొద్దుమాపు ఇండ్లు ఊడ్వడం, బట్టలుతకడం, బాసండ్లు తోమడం ఈ పనులతో జగన్ చచ్చిపోయి పదేండ్లు అయిందన్నదే గుర్తులేదు భాగ్యకు. పదేండ్ల కింద దసర పండుగ రేపనంగ బాలాజీ మిఠాయి షాపుకు సమోసాలు చేయాల్నని పోయిన జగన్ మళ్ళా తిరిగి రాలేదు!

"గంతే గదే ఆఖరిసూపు" నిట్టూర్చింది భాగ్య.

"ముగ్గురు పిల్లలు! పెద్దది విజయ. రెండోడు రాజేశ్. ఇద్దరయినంక "ఇగసాలు" అంటె ఊర్కోలేదు. "ఇంకోడు కావాల్నె"అని ఒగమానంగ ఇనక మంకుపట్టు పట్టి కూసుంటె పోతమాయెనని ఒప్పుకుంటి. ఆనికి పిల్లలంటే శాన పావురం. మస్తు గార్వం చేస్తుండె. పిల్లలు ఏది గావాలన్న తెచ్చి యిచ్చెటోడు. గింత శెడు అలవాటు లేకుండె ఆనికి. ఒకరి జోలికి పోవుడే ఎరుక లేదు. ఎవని తోటి సోపతి లేదు. ఇల్లు దుక్నం - దుక్నం ఇల్లు అంటుండె. అసొంటోన్ని ఎట్ల అనుమోనించోంద్రో గాపోలీసులు! పోలీసుల పనే అనుమానించుడు. చంపుడు! హత్యలు చేసుడు! "నా పిల్లల్ని నేను సాదుకుంట జంకుతవెందుకే - అని భరోసగ అన్నోడు పోయి పదేండ్లాయె. చూస్తు చూస్తునే కాలం గడిశిపోవట్టె!-" కన్నీళ్ళు పైటకొంగుతో తుడుచుకుంది భాగ్య.

జగన్ పని సమోసాలు చేయడం. ఆ పనిలో మెదిగినోడు. నాలుగైదు మిఠాయి షాపులకు రోజుపోయి సమోసాలు చేసెటోడు. రోజుకు నాలుగైదొందల దాక సంపాయించెటోడు.

తెల్లవారితే దసర పండుగ. వారం రోజుల్నుంచె మిఠాయి షాపుల్ల సమోసాలు చేసుకుంట జగన్ తీరకుంటనె వున్నడు. ఆ రోజు పొద్దుపోయిందాక సమోసాలు చేసుకుంట అప్పుడే ఇంటికి వచ్చాడు. అన్నం తిని మంచంల వాలిండో లేదో సత్తి పొల్లగాడు ఉరికొచ్చిండు.

"బావ! సేట్ రమ్మంటుండు జల్ది. సమోసాలు కావాల్నంట-జప్పున కదులు" అన్నాడు.

"నీ అవ్వ! గిప్పుడే వచ్చిన ఇంటికి. వస్తున్న పో-"

"బావ! నిను ఎంటబెట్టుకొని రమ్మండు సేట్" కదలలేదు సత్తి.

"సరే! పద-" అని జగన్ లోపలున్న భాగ్యతో "సేట్ పిల్చిండంటినె పోయొస్త అని చాయ్ గావాలన్నోడు చాయ్ కూడ తాగకుంట పోయిండు! గట్ల పోయినోని కోసం రెండు రోజులు ఇగ వస్తడు ఇగ వస్తడు - అని ఎదురు చూస్తి. ఆన్ని హత్యజేసి శరీరాన్ని సుత కన్పించకుంట జేసిరి పోలీసులు! ఆఖరి చూపులు గూడ లేకుంట మాయం జేసిరి పోలీసులు! నిట్టూర్చింది భాగ్య. పదేండ్ల కింద జరిగిందంతా కండ్లముందు కన్పించింది.

పండుగెల్లినంక రెండు రోజులు చూసి భాగ్య మూడో రోజు తెల్లారు ఝామున బాలాజి షాపుకు పోయింది. పొద్దున్నె షాపు తీసేవుంది. కాని ఏం గిరాకి కనపడలేదు. సేట్ గల్ల పెట్టె ముందల కూర్చుని వున్నాడు. భాగ్య షాపు పక్కనున్న సందులోకి పోయి వెనుకున్న పొయ్యిల దగ్గరికి పోయింది. పొయ్యిల పక్కనున్న జాగాలో సత్తి, ఇంకో పోరడు ఎవడో - కొత్తోడు - కూర్చాట్లు పడుకుంట బాసండ్లు తోముతున్నారు. పెద్ద పెద్ద మూకుళ్ళు , అండాలు గిన్నెలు సలాకీలు, జల్లెడ గంటెలు మసిబట్టి నల్లగ బొగ్గుల లెక్కున్నయి పడి వున్నాయి. వాళ్ళ చుట్టూ. అన్ని ఈగలు వాలుతున్నాయి. బూడిదలో ఉసికె కలిసిందేమో. వాళ్ళు బాసండ్లు తోముతుంటె బర్రబర్ర చప్పుడులు! బాసండ్ల బడబడలు! వాళ్ళకేం వినిపించేటట్లు లేదు.

"తమ్మీ!-" లాశిగ పిలిచింది భాగ్య.

సత్తి తలెత్తి భాగ్యను చూసి పండ్లు ఇగిలించాడు. సత్తి అసలు పేరు సతీష్. కాని వాన్ని అందరూ సత్తి అనే పిలుస్తారు.

దసరపండుగ రోజు బాగానే వాన పడింది. ఇంకా ఈదురు గాలి వీస్తున్నది. భాగ్య పైటకొంగు నెత్తిమీదుగా కప్పుకొని వుంది. సత్తి వెంటనే భాగ్యను గుర్తుపట్టలేదు. అందులో పండుగ మత్తు వాళ్ళనింకా వదిలి పెట్టినట్లు లేదు. పండగ అయినంక రెండు రోజులు షాపుకు రాలేదేమో. ఈ రోజే వచ్చి బాసండ్లు తోముతున్నారు.

"అరే క్యాహువారె జల్దీ కర్" అని సేట్ లోపల్నుంచి అరిచాడు.

"కుచ్ నహీ సేట్!" అని లేచాడు సత్తి. భాగ్యకు దగ్గరగా వచ్చి

"అక్కా! నువ్వా" అని ఆశ్చర్యపోయాడు సత్తి.

"తమ్మీ! బావెక్కడరా?" ఆమె గొంతులో ఆత్రుత.

"బావన? - పండగ రాత్రె సమోసాలు చేసుడు అయినంక పోయిండు అక్క! ఇంటికి రాలేద?-"

"రాలేదు తమ్మీ! పని అయ్యేతలకు రాత్రయిందేమో గక్కడ్నె పండుకున్నడేమో తెల్లారి వస్తడనుకున్న. గాని తెల్లారి రాలేదు. మర్నాడు రాలేదు. ఇందనుక రాలేదు" ఏడ్పు ధ్వనించింది భాగ్య గొంతులో.

"గప్పుడే - రాత్రే - ఒకటయిందేమో సమోసలు చేసుడు గప్పుడే అయింది. సేటు యిచ్చిన మిఠాయిలు, సమోసలు మూటగట్టుకొని బయలుదేరిండు-"

"మరెక్కడికి పోయిండురా! ఇంటికి రాలేదు-" భాగ్య గొంతులో ఆందోళన

"వెంకటిగాడు గుంటూరు మాల్ ఒచ్చిందని అంటుండె - గక్కడికేమైన పోయిండేమో అక్క!-" గారబట్టిన పండ్లు ఇగిలించాడు సత్తి.

"అయితే వెంకటి కెరుకేనేమో బావ ఎక్కడున్నది. వాడ్నె అడ్గుత-" అని అటుయిటుచూసింది భాగ్య.

"వెంకటిగాడు రాలేదక్క!"

"వాని ఇల్లు రామంతపూర్ చెరువు కట్ట మొదట్లనె వుంది గద - సరే అక్కడికే పోయి అడ్గుత-" భాగ్య ఆటోలో బయలుదేరింది. భాగ్య ఒక్కసారి మాత్రమే వెంకటి అర్ర చూసింది అయినా బాగానే గుర్తు పట్టింది. అది రేకులు వేసిన చిన్న అర్ర. తలుపులు వేసి వున్నాయి. తట్టింది. ఎవరూ తలుపులు తీయలేదు. ఈసారి గట్టిగా తట్టింది.

"ఎవర్రా పొద్దున్నె!-" గళ్ళ నెక్కరులో పైన బనీను కూడ లేదు వెంకటి తెలుపులు తీశాడు. వాని ముఖమంతా వుబ్బి వుంది. వెంట్రుకలు చెల్లాచెదురై వున్నాయి. కళ్ళు ఇంకా మత్తుతో, అలసటతో మూసుకుపోతున్నాయి. తలుపు తీయగానే ఆ వెలుతురును తట్టుకోలేక మోచేతిని కండ్లకు అడ్డంగా పెట్టుకొని

"ఎవలూ?-" అన్నాడు.

"వెంకటి నేను రా!-"

మోచేతిని పక్కకు జరిపి చూశాడు వెంకటి.

"నువ్వా అక్కా!-" వాడి మత్తువెంటనే వదిలింది. ఎందుకో కొంచెం వణుకుతున్నట్లు కన్పించాడు.

"వెంకటి! మీ బావ ఎక్కడున్నాడురా?-"

"బావా!-" ముఖం దిగాలుపడిపోయింది.

"మీ బావ ఏడిరా? ఏదో గుంటూర్ మాల్ వుందని వెంటబెట్టుకుపోయినవంట" భాగ్య గొంతులో కోపం.

"అయ్యో అక్క! పరాశికానికి అన్నగా మాటలు. బావగసొంటోడు గాడని నేకెర్కలేద అక్క!-" ఆగాడు వెంకటి.

"మల్ల మీ బావ జాడలేకుంట ఎక్కడికి పోయిండురా-" భాగ్య గొంతు గద్గదమైంది.

వెంకటి ముఖం చిన్నబోయింది ఎందుకో.

"అక్క! బావ నా ఎంబడి కొంచెం దూరమె ఒచ్చిండు. అక్కడ్నుంచి నేను అంబర్‌పేట మొకాన మర్లిన బావనేమో గోల్నాకమొకాన తిర్గిండు-" ఆగాడు వెంకటి.

"మల్ల ఏమైందిర!-ఇందనుక ఇంటికి రాలేదు!-" గొంతంత పూడుకుపోయింది భాగ్యకు. ఆమె అక్కడ్నుంచి కదిలింది.

"ఆగుఅక్క నేను గూడ ఒస్తున్న." వెంకటి దబదబ ప్యాంటు అంగీ తొడుక్కొని అర్రకు తాళం వేసి బయటికి వచ్చాడు. భాగ్యపక్కనే నడుస్తూ-

"ఏడ్వకు అక్క!-" ఏడుస్తున్న భాగ్యను ఊరడించడానికి ప్రయత్నించాడు వెంకటి.

"ఎక్కడికి పోయిండో ఎర్కయితలేదు. ఎన్నడు ఎక్కడికి చెప్పకుంట పోడు గిట్ల.. మిఠాయి దుక్నాలు ఇల్లుదప్ప ఇంకోకాడికి పోడు ఎన్నడు. అసొంటోడు ఎక్కడికి పోయిండో తెలుస్తలేదు." కారే కన్నీళ్ళను తుడుచుకునే ప్రయత్నం చేయలేదు భాగ్య.

భాగ్య ఇంటికి పోయింది. పిల్లల్ని చూసే సరికి ఆమెకు ఏడ్పు కట్టలు తెంచుకుంది. వాళ్ళను గుండెలకు చేర్చుకొని బోరున ఏడ్చింది. భాగ్యను చూసి చుట్టు పక్కల ఆడవాళ్ళు ఆమెను పలకరించడానికి వచ్చారు.

"ఎన్నడు ఎక్కడికి పోనోడు ఎక్కడ మాయమైండో అంతుపడ్తలేదు!" భాగ్య పక్కింట్లో వుండే అంతమ్మ అంది.

"చిన్నోడ చిత్కోడ కాటగలిసిండు అనెటందుకు. ఏదో పెద్ద ఆపతే వచ్చింది జగన్ అన్నకు. లేకుంటే గిట్లెల్ల రాకుంట పోతడు" అంది రాజలచ్చిమి. ఆమె ఇంట్లో పోర్షనులోనే జగన్ వుంటున్నాడు.

"పోలీసులకు ఇస్తె మంచిగుంటది. ఏ సంగతి తెలుస్తది" అంది అంతమ్మ.

ఆడవాళ్ళందరూ తలా ఓ మాట అని తమ పనుల మీదికి వెళ్ళిపోయారు. ఈ కాలంలో ఎవరికి తీరికుంటున్నది గంటల కొద్ది కూర్చొని ఊరడింపు మాటలు మాట్లాడడానికి. అందరూ వెళ్ళిపోయాక భాగ్యకు ఏం చేయాలో తోచలేదు. పిల్లలకు ఏమైన వండి పెడదామన్నా కాలుచేయి ఆడడం లేదు. ఆడవాళ్ళందరు లోపలికి వచ్చినప్పుడు వెంకటి బయటకి వెళ్ళిపోయాడు. బీడి మీద బీడి కాల్చినట్లున్నాడు. వాడు లోపలికి రాగానే పొగాకు వాసన గుప్పుమంది. వాడి ముఖంలో దుఃఖం నిండిపోయి వుంది. భాగ్య వెంకటిని రెప్పవేయకుండా చూసింది. "వీడికి జగన్ఏడికి పోయిండో ఎరికే. చెప్పలేక మస్తు బాధపడ్తుండు" అనుకుంది భాగ్య.

"తమ్మి! నివద్దిగ చెప్పుర! మీ బావ ఎవతినైన వుంచుకున్నడ? లేకపోతే ఎవతితోనైన లేశిపోయిండ!" మెల్లగా అడిగింది భాగ్య. పక్కనున్న పిల్లలకు విన్పించకుండా.

"అబద్ధం చెప్తలేను అక్క! బావకు అసొంటి సోపతే లేదు" అని బోరున ఏడ్చాడు వెంకటి.

"ఏడుస్తవెందుకురా!" భాగ్యఏం అర్థం కావడం లేదు. వెంకటి భాగ్య భుజం మీద ముఖం పెట్టి వెక్కివెక్కి ఏడ్చాడు.

"ఏమైందిర!"

"అక్క! .... బావను సంపింద్రు... ఇగ బావ లేదు అక్కా!..." బావురమని ఏడ్చాడు వెంకటి.

భాగ్యతెల్లబోయింది. కట్టె చరుచుకపోయింది. కాస్సేపటికి తెలివి తెచ్చుకొని.

"సంపింద్రా!... ఎవరు సంపింద్రు! ఎందుకు సంపుతరురా?"

"అవునక్క! బావను సంపింద్రు!... మేం మిఠాయి షాపు నుంచి బయల్దేరినం. బావనేమో గోల్నాక దిక్కుపోయిండు. నేను రామంతపూర్ మొగాన మర్లినోన్ని ఎన్కకు తిర్గి గోల్నాక మొకాన తిర్గి అట్లకెల్లి సందులున్న కల్లు కాంపౌండుకు పోయిన. నాకు తాగాలని కుతి లేసింది. బాయమ్మ దగ్గర సార కొందమని అటు మొకాన పోయిన. బావకు పాన్ జర్ద అలవాటే గాని సారకల్లు అలవాటు లేదు గద. గా మాటంటే కోప్పడ్తడని మెల్లగా ఆయన ఎన్కాల సందులకు పోయిన. సార కొనుక్కొని గోల్నాక మెయిన్ రోడ్డు ఎక్కిన. గప్పుడె గోల్నాక మురికి కాలువ బ్రిడ్జి వుంది గద - గక్కడ బావను ఇద్దరు పోలీసులు అటకాయించి నిలబడ్డది చూసిన. నేను సందుమూలల నతికిన. ఇంత నాకు టప్పటప్పమని సప్పుళ్ళు ఇన్పించినయి. పోలీసులు లాఠీలతోటి బావను అడ్డగోలుగ కొడ్తున్నరు. బావేమో నాకేం ఎర్కలేదు. మిఠాయి దుక్నంల సమోసాలు చేసి ఒస్తున్న- పెండ్లాం పిల్లలున్నోన్ని. నాకెవల్తోటి అంటుసొంటుల్లేవు.... అని బతిమిలాడుతున్నడు - ఏడ్సిండు - ఆళ్ళకాళ్ళు పట్టుకున్నడు - అక్కడున్న లైటు ఎలుసల నాకంత కండ్ల పడ్తనె వున్నది. పోలీసులు బావ అనే మాటలు ఇంటనె లేరు-సాలే! అబద్ధాలాడ్తావ్! బాడ్ఖావ్! మమ్ముల్ని తప్పుతోవ బట్టిస్తావ్! నువ్వు జగన్‌వేగద! నీపేరు మాకు తెల్వదనుకుంటున్నవ! నువ్వు జేసె పనులేమిటో మాకెరుకలేదను కుంటున్నవబే! ఆ మూటల ఏంది లమ్డికొడుక? గింత జెన్మతలేవు? అవి పిస్తోల్లా? మందుగుండుసామానా?- ఏందిబే? అనుకుంటు పోలీసోల్లు కొట్టబట్టింద్రు. బావేమో గీ మూటల మిఠాయి సమోసాలున్నయి అన్నా ఆల్లు ఇనలేదు. లాఠీలతోటి కొట్టబట్టింద్రు. ఆఖరికి బావ కుప్పకూలి పోయిండు దెబ్బలకు. సంకల వున్న మూట నాలాల పడ్డది. పోలీసుల్ల ఒకడు బావను అటు యిటు కదిలించిండు - ఏందిర! ఊకెనె టప్పుమన్నడు. మనిషి జూస్తె అజంగనె వున్నడు. గింతల్నె సచ్చిపోయిండు! అని అన్నాడు. ఇంకో పోలీసేమో- సచ్చిపోయిండ? - ఎక్కడ్నో ఆయువు పట్టులదెబ్బ తగిలింది రా! - ఇప్పుడేం జేద్దాం!- భయపడ్డడు ఆ పోలీసు. ఇంకో పోలీసేమో భయమెందుకురా శవాన్ని నాలాలకు నూకెయ్యి. తెల్లవారి జాడ దొర్కకుంట పోతది అన్నడు. బావ జేబులు దేవులాడి పైసలు తీసుకున్నరు. బావను నాలాలకు నూకేసింద్రు పోలీసులు. ఆల్లు ఎల్లిపోయినంక నాకు ముచ్చెమటలు పోశినయి. సలిజరం వచ్చినట్లయింది. ఇగ ఉరికిన ఉరికి ఉరికి అర్రల పడ్డ. బాగ తాగిన. సార అయిపోతే మల్ల సారా కొనుక్కొచ్చుకున్న రెండు రోజులు తాగుతనే వున్న - సోయి దప్పి పడిపోతున్న. లేశి మల్ల తాగుతున్న. అక్కా! నువ్వు వచ్చినప్పుడె గప్పుడె కొంచెం సోయిల వున్న - "వెంకటి చెప్పిందంత విన్న భాగ్య మీద పిడుగు పడ్డట్లయింది. వెంటనే లేచి గోల్నాక దిక్కు ఉరికింది. బ్రిడ్జి మీద నిలబడి కిందికి చూసింది. ఇంకో దిక్కు కొత్త బ్రిడ్జి కట్టారు. అటు దిక్కు ఉరికి నాలాలకు చూసింది. నాలాల నీళ్ళు వేగంగా ప్రవహిస్తున్నాయి. భరించలేని వాసన. దసరా రోజు పెద్ద వర్షం పడింది. వర్షం నీళ్ళకు కాలువ నిండా పారింది ఆ రాత్రి.

"గా నీళ్ళల్ల కొట్టుకుపోయిందేమో - శవం-" భాగ్యకు కన్నీళ్ళు ఆగలేదు. వెక్కివెక్కి ఏడ్చింది. వెంకటి ఆమె వెన్కెంబడే వచ్చి నిలబడ్డాడు.

"ఇప్పుడేం లేదిక్కడ అక్కా! ఏ జాడలు కన్పిస్తలేవు."

భాగ్య వెంకటిని పట్టుకొని పెద్దగా ఏడ్చింది. అటుయిటు పోతున్న వాహనాలు ఆగకుండా పోతున్నాయి. జనం ఆమె ఏడ్పును వినడం లేదు. వాళ్ళనెవరూ పట్టించుకోవడం లేదు.

"తమ్మీ! నిజంగ మీ బావ సచ్చిపోయిండంటవ? పిల్లల్ని, నన్ను దిక్కులేనోళ్ళను చేసి పోయిండంటవ? నేనెట్ల బతకాలె తమ్మీ! నాకు ఆసరేది తమ్మి!" ఏడ్చింది భాగ్య.

జగన్ చనిపోయింతర్వాత భాగ్య ముగ్గురు పిల్లలతో అనాథ అయిపోయింది. ఇంట్లో ఇక అల్మారా వుంటె దాన్ని అమ్మి ఇంటి కిరాయి కట్టింది. మిగిలిన పైసలతో పోయి సత్యనగర్ మురికి వాడలో ఒక తసకల అర్రను కిరాయికి తీసుకుంది. పిల్లలనిద్దర్ని బడి మాన్పించింది. చంటోన్ని రాజేశ్ దగ్గర వదిలేసి విజయను వెంటబెట్టుకొని ఇండ్లల్ల పనికి పోతుంది. రోజంతా కష్టపడ్తే పొట్ట, బట్టఎల్లుతున్నది. కాని పిల్ల పెండ్లి నెత్తిమీదికి వస్తున్నది! ఎట్ల? అదే చింత భాగ్యకు.

జగన్ వుంటె పిల్ల చదువుకునేది. ఆడు మంచి సంబంధమే తెచ్చి చేసెటోడు. పోలీసుల చేతిల నడుమంత్రపు చావు చచ్చె! జగన్ ఒగరి జోలికి పోయెటోడు కాదు. తన పనేందో తనేందో - గంతల్నె వుండెటోడు. గీ పోలీసులకు ఏం పుట్టిందని ఆన్ని పట్టుకున్నరు? కొట్టింద్రు! గట్ల ఎవన్ని బడితె ఆన్ని పట్టుకొని కొట్టుడేన పోలీసుల పని! ఎన్కముందు చూడకుంట చంపుడేన! మంచోడు చెడ్డోడు అన్న జ్ఞానమే లేద ఆళ్ళకు! గిట్ల ఎంత మందిని పొట్టన పెట్టుకుంటరో! ఎంతమంది జీవితాలను నాశనం జేస్తరో!-" భాగ్య కన్నీళ్ళు పైటకొంగుతో తుడుచుకుంది. పనికి యాల్లయింది పోవాలె అనుకుంది.

భాగ్యది ఈగ బతుకయింది.
ఇల్లలుక్కుంట ఇల్లలుక్కుంట
తన పేరే మర్చిపోయింది!

★

ప్రశంసనీయ ప్రయత్నం

కొద్దికాలం క్రితం వరకు ఆర్థిక విషయాల పట్ల ఎక్కువ మందికి ఆసక్తి ఉండేది కాదు. విద్యాధికులు, మేధావులు సైతం ఆర్థిక విషయాలు మినహాయించి మిగతా వాటిపైనే తమ దృష్టిని సారించే వారు. ఏదో బడ్జెట్‌లు వెలువడిన ఆ నాలుగు రోజులు మాత్రమే ఈ అంశాలు ఎంతోకొంత ప్రజల చర్చల్లో చోటు చేసుకోవడం, పత్రికలు ప్రాధాన్యత ఇవ్వడం జరిగేది. ఆ జరిగే చర్చ కూడా ముఖ్యంగా ఎవరి మీద పన్నులు వేశారు, ఎవరికి రాయితీలు ఇచ్చారు లాంటి అంశాలకే పరిమితమయ్యేది. కాని దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు ఆరంభమైన తర్వాత ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రతి ఒక్కరినీ ప్రభావితం చెయ్యడం అధికమయింది. దీనితో ఆర్థిక అంశాల పట్ల ఆసక్తి పెరగడమే కాకుండా వాటిని తెలుసుకోవలసిన అవసరమూ ఏర్పడింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఏటా ఫిబ్రవరి మాసంలో బడ్జెట్‌లను ప్రవేశ పెడుతుంటాయి. బడ్జెట్‌లతో పాటు ఆర్థిక స్థితిగతుల గురించిన సర్వేలను కూడా విడుదల చేస్తుంటాయి. ఈ సర్వేలు సాధారణ ప్రజలకే కాదు, ఆర్థిక విషయాలలో పరిజ్ఞానం లేని విద్యాధికులకు సైతం ఏ మాత్రం అంతుపట్టని అంకెల పుట్టల్లా ఉంటాయి. కేంద్రం ప్రచురించే ఆర్థిక సర్వే దీనికి కొంత మినహాయింపు. అంకెలతో పాటు విశ్లేషణ కూడా ఉంటుంది. సమగ్రత పాలు కూడా అధికమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే ఆర్థిక సర్వే మాత్రం అత్యధిక భాగం కేవలం అంకెలు, పట్టికలతోనే ఉంటుంది. ఆర్థిక సర్వేలే అంతంతమాత్రంగా అర్థమవుతాయనుకుంటే బడ్జెట్ పత్రాలుమరీ గొట్టుగా ఉంటాయి. బడ్జెట్ స్వరూపం, పరిభాష ప్రత్యేకంగా తెలుసుకోని వారికి అవి ఎంత మాత్రం అర్థంకాని బ్రహ్మపదార్థాలే.

సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్.ల ఆదేశాలు అమలు పరచడం మినహా వేరే పరిష్కారం లేదని నేడు పాలక వర్గాలు బుకాయిస్తున్నాయి. ప్రజలపై ఎడాపెడా భారాలు మోపుతున్నాయి. దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్నే ప్రమాదంలో పడవేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక విషయాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రజానుకూల ఆర్థికవేత్తలు, సంస్థలు దీనికోసం పూనుకున్నాయి. కేంద్రంలోని ఆర్థిక విధానాలు, ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను వివరించడంలో న్యూఢిల్లీకి చెందిన పబ్లిక్ ఇంటరెస్ట్ రీసెర్చి గ్రూపు గత కొన్నేళ్ళుగా ప్రశంసనీయమైన కృషి జరుపుతున్నది. ప్రతి ఏటా ప్రత్యామ్నాయ ఆర్థిక సర్వేలను ప్రచురిస్తున్నది. తేలిక భాషలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఆర్థిక విషయాలపై పలు గ్రంథాలను కూడా ప్రచురిస్తున్నది.

ఇటువంటి కృషి రాష్ట్ర స్థాయిలో బహుశా మన రాష్ట్రంలోనే ఆరంభమయింది. ప్రపంచ బ్యాంకు తన విధానాలను నిర్దిష్టంగా ఒక రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయోగ క్షేత్రంగా ఎన్నుకున్న చోట ప్రత్యామ్నాయ భావాలు పెంపొందడం సహజమే. ఇక్కడ వామపక్షాలు, ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలకు ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించడమే కాకుండా, ఉద్యమాలను కూడా నిర్వహిస్తున్నాయి. వామపక్ష మేధావులు ఈ విధానాలను ఎండగడుతూ పత్రికల్లో వ్యాసాలు రాయడం, పుస్తకాలు ప్రచురించడం చేస్తున్నారు. ప్రభుత్వం తన బడ్జెట్‌ను, ఆర్థిక సర్వేను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి ఒక రోజుముందే ప్రత్యామ్నాయ ఆర్థిక సర్వేను విడుదల చేయడం ఈ ఏడాది విశేషం. సీనియర్ జర్నలిస్టు వి.హనుమంతరావు ఈ బృహత్తర బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని నిర్వర్తించారు. ఆర్థిక విషయాలను జనరంజకంగా రాయడంలో ఆయన అందెవేసిన చేయి. తమ సంస్థ డి.ఎన్.ఎఫ్. తరఫున అనేక సంవత్సరాలు 'ఆంధ్రప్రదేశ్ వార్షికదర్శిని'ని తీసుకొచ్చిన అనుభవం వారికున్నది. 'ఏభై ఏళ్ళ ఆంధ్రప్రదేశ్' అనేబృహత్తర గ్రంథాన్ని కూడ ఆయన వెలువరించారు. ఇప్పుడు '1991-2006 రాష్ట్ర ఆర్థిక పరిస్థితి' గ్రంథాన్ని తీసుకొచ్చారు. ఆయన కృషిని ప్రగతిశీల వాదులంతా హృదయ పూర్వకంగా అభినందిస్తారు.

> **ఈ గ్రంథంలోని అంశాలు రాష్ట్రంలో అమలవుతున్న ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలను వ్యతిరేకించే పార్టీలకు, శాసనసభ్యులకు, మేధావులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆర్థిక సర్వేను ప్రచురించడంలో ఇది తొలి ప్రయత్నమే కాబట్టి రాబోయే సర్వేలు మరింత సమగ్రతను, ప్రామాణికతను సంతరించుకుంటాయని ఆశిద్దాం. ప్రత్యామ్నాయ విశ్లేషణలను, పరిష్కారాలను సాధారణ ప్రజానీకానికి సైతం అర్థమయ్యే రీతిలో అందించే ఇటువంటి ప్రయత్నం మున్ముందు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా వుంది.**

ఈ గ్రంథంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాల గురించిన విస్తృత సమాచారం ఉంది. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాంఘిక సంక్షేమం, బ్యాంకింగ్, ప్రజా పంపిణీ తదితర అనేక రంగాల గురించి ఎంతో విలువైన సమాచారాన్ని ఈ గ్రంథం అందిస్తుంది. ఇటువంటి ప్రత్యామ్నాయ పరిశీలనలకున్న ప్రాధాన్యత రీత్యా ప్రస్తుత గ్రంథాన్ని కొంత నిశితంగా పరిశీలించాల్సి ఉంది. దీనిలో మొట్టమొదటగా కనిపించేది వివిధ రంగాల గురించి అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఒక్క చోట పెట్టినట్లుగా ఉండటం. ఆయా రంగాల గురించిన సమగ్రమైన వివరణ, విశ్లేషణ తగినంతగా లేకపోవడం. పరిశ్రమలు, కొంత సుదీర్ఘం అయినప్పటికీ విద్యుత్తు అధ్యాయాలు దీనికి మినహాయింపు. స్థూల ఆర్థిక సమీక్ష, బడ్జెట్ ధోరణుల విశ్లేషణతో ఈ గ్రంథం ఆరంభమయితే ఎంతో సముచితంగా ఉండేది. అధ్యాయాల కూర్పు కూడా మరింతక్రమ పద్ధతిలో ఉంటే బావుండేది. అధ్యాయాల నిడివి కూడా విషయ ప్రాధాన్యతను బట్టి నిర్ణయించి ఉండాల్సింది. నిర్దిష్టమైన ప్రత్యామ్నాయాన్ని చెప్పకపోవడం కూడా ఒక ప్రధాన లోపం. ప్రచురణ కర్తలు తెలిపినట్లు ఈ గ్రంథం సమగ్రతను, నాణ్యతను మెరుగుపరచాల్సి ఉంది.



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 1996-2001
ప్రత్యామ్నాయ పరిశీలన
రచన : వి.హనుమంతరావు,
పేజీలు : 1/4 డెమ్మీ 152;
ప్రచురణ : ప్రజాశక్తి బుక్‌హౌస్; **వెల :**రూ.75/-,
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ఏమైనప్పటికీ ఈ గ్రంథంలోని అంశాలు రాష్ట్రంలో అమలవుతున్న ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలను వ్యతిరేకించే పార్టీలకు, శాసనసభ్యులకు, మేధావులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆర్థిక సర్వేను ప్రచురించడంలో ఇది తొలి ప్రయత్నమే కాబట్టి రాబోయే సర్వేలు మరింత సమగ్రతను, ప్రామాణికతను సంతరించుకుంటాయని ఆశిద్దాం. ప్రత్యామ్నాయ విశ్లేషణలను, పరిష్కారాలను సాధారణ ప్రజానీకానికి సైతం అర్థమయ్యే రీతిలో అందించే ఇటువంటి ప్రయత్నం మున్ముందు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా వుంది. ప్రజాశ్రేయస్సును రాష్ట్రాభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ కృషిని ఆదరించి, ప్రోత్సహించాలి.

- విజయరావు